

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 26 ఆగస్టు 2023 పేజీలు : 04


# అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకున్న స్వర్గీయ వైసి తిమ్మారెడ్డి

**- మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి - కుల మతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన వైసి తిమ్మారెడ్డి**



వైసీ మాజీ ఎమ్మెల్యే తిమ్మారెడ్డి విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రి పెద్దారెడ్డి రామచంద్రరెడ్డి

**మడకశిర టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో చెరగని ముద్ర వేసుకున్నాడని మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని వైబి హళ్లి క్రాస్‌లో స్వర్గీయ వైసి తిమ్మారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. ఈసందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. 30 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఓటమి ఎరుగని ధీరుడుగానే ఉన్నారన్నారు. వైసి తిమ్మారెడ్డి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా పదవులు పొంది ఈ ప్రాంతంలో కులాలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైతం ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు కులాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జన్మ భూమి కమిటీలు పెట్టుకుని సంక్షేమ పథకాలు అన్ని తమ పార్టీ వారికి అందజేశారని, అలాంటి వివక్షత నేడు ఈ ప్రభుత్వంలో లేదన్నారు. తారతమ్యాలు లేకుండా అర్హులైన పేదలందరికీ న్యాయం చేయడమే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శంకర్ నారాయణ, టిటిడి మెంబర్ నియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్‌బాబు, కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి, హిందూపురం మధుమతి, మాజీ మంత్రి నరసే గౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, రంగేగౌడ్, ప్రముఖ సీనియర్ న్యాయవాది వేళ వాయి గోవింద్‌రెడ్డి, మాజీ ఎడిసిసి బ్యాంక్ ఉపాధ్యాక్షుడు ఆనంద రంగారెడ్డి, అమలాపురం సర్పంచ్ వాగేష్, మాజీ జడ్పిటిసి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర సంయుక్త క ఆర్యదర్శి రవిశేఖర్‌రెడ్డి స్వగృహంకు వెళ్లి కాసేపు రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి స్వగృహంకు, ఎమ్మెల్యే తిప్పేస్వామి స్వగృహంకు వెళ్లి మిదూపురం బయల్దేరారు.

# దీపికమ్మను భారీ మెజార్టీతో గెలిపించండి

**- ఏపి అంతా జగన్ కంచుకోట - వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి - ప్రోగ్రామ్ సక్సెస్‌తో క్యాడర్‌లో కొత్త జోష్**





కార్యాలయం ప్రారంభోత్సవంలో స్వీట్ తినిపిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి , జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి, వైసిపి ఇన్‌చార్జ్

**హిందూపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త**

హిందూపురం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి దీపికమ్మను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, విద్యుత్‌శాఖామంత్రి ఎని ్నకల్లో వైనాట్ 175 అని పిలుపునిచ్చిన మన అన్న జగనన్న నినాదాన్ని నెరవేర్చేందుకు హిందూపురాన్ని గెలుచుకుని జగనన్న అడ్డా అని నిరూపిస్తామన్నారు. టిడిపికి ఇదే మా సవాల్ అంటూ ఆమె హెచ్చరించారు. చలివెందుల వైసిపి గెలుచుకుందని గుర్తు చేశారు. అక్కడ ఎమ్మెల్యే స్థానాన్ని కూడా గెలుస్తామన్నారు. హిందూపురం స్థానాన్ని గెలిచి తీరాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. కరోనా సమయంలో హైదరాబాద్‌లో చంద్రబాబు, బాలకృష్ణ పోటీచేసిన రవీంద్రారెడ్డి తన మద్దతుదారులతో వైసిపిలో చేరగా మంత్రి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా పలు గ్రామాలు, వార్డుల నుండి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు





బహిరంగసభలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, చిత్రంలో ఇన్‌చార్జ్ దీపిక , వైసిపి నేత బాబురెడ్డితో ఆ పార్టీ నాయకులు

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రెండు నెలల క్రితం హిందూపురం పార్టీ ఇన్‌చార్జ్‌గా దీపికావేణును అధిష్టానం నియమించిన క్రమంలో ఆధునిక హంగులతో భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన పార్టీ నియోజకవర్గం కార్యాలయాన్ని మంత్రి శుక్రవారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి దీపిక, ఆమె భర్త గుడ్డంపల్లి వేణురెడ్డికి మంత్రి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో జ్యోతిప్రజ్వలన చేశారు. వైసిపి నేతలు చల్లాపల్లి బాబురెడ్డి, గుడ్డంపల్లి వేణురెడ్డి సారథ్యంలో జరిగిన సభలో పార్టీ ఇన్‌చార్జ్ దీపిక ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు. పెద్దాయన మంత్రి పెద్దిరెడ్డి ఆశీస్సులతో హిందూపురంలో రానున్న పంచాయతీ ఎన్నికల్లో గెలిచి లాంచనంగా వైసిపి జైత్ర యాత్రను ప్రారంభించిందిన అభివర్ణించారు. సభావేదిక నిర్వహణ సీనియర్ కౌన్సిలర్ శివకుమార్ నిర్వహించారు. భారీ ఎత్తున వచ్చిన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ హిందూపురం ఎవరి కంచుకోట కాదని ఆంధ్రప్రదేశ్ అంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కంచుకోట అని మంత్రి స్పష్టం చేశారు. రానున్న ఆరు ఏడు నెలల్లో ఎన్నికలు రానున్నాయని హిందూపురంలో వేర్వేరుగా వున్న వైసిపి నాయకులు ఐక్యమై ఒకవేదికపై రావడం సిఎం ఉద్దేశ్యాన్ని నెరవేర్చేందుకు వైసిపిని గెలిపించుకుంటామని చెప్పడం చాలా సంతోషంగా వుందన్నారు. కుప్పంపై సిఎం దృష్టి పెట్టాక 90 శాతం స్థానిక సంస్థల ఎన్నికల స్థానాలను పరిమితమయ్యారని అయితే వాలంటీర్లు ప్రాణాలు పనంగా పెట్టి సేవలు చేస్తే సంస్కారహీనంగా బాబు మాట్లాడుతు న్నారని విమర్శించారు. హిందూపురంలో ఈ రోజు నాయకులు వైసిపిని గెలిపించుకుంటా మని చెప్పిన విధంగా మాటపై నిలబడి ఐక్యత తో దానికి నెరవేర్చాలని హితవు పలికారు. ఈ ప్రాంతం, కుటుంబాల అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడు వుంటుందని హామి ఇచ్చారు. అంతకుముందు ఏపి ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్, సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి, చైర్‌పర్సన్ ఇంద్రజలు మాట్లాడారు. ఇన్‌చార్జ్ దీపికను గెలిపించి అసెంబ్లీకి పంపుతామని నాయకులు హామి ఇవ్వడం విశేషం. అనంతరం చలివెందుల పంచాయతీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా శంకర్‌నారాయణ, ఎంపి మాధవ్, జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎంఎల్‌సి మంగమ్మ, కదిరి, మడకశిర ఎమ్మెల్యేలు సిద్దారెడ్డి, తిప్పేస్వామి, కురుబ, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్లు కోటిబాబు, పొగాకు రామచంద్ర, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, శ్రీరామిరెడ్డి, సిపిసి సాదిక్, ఆర్‌కె ఖలీల్, ప్రశాంత్‌గౌడ్, ఎల్‌ఐసి రవీంద్రుడు, కౌన్సిలర్లు ఆసిఫుల్లా, నాగరాజు, మద్దన జయప్ప, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, స్పంచులు, మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు, తదితరులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయాల్లో విభేదాలు ఉండాలే కానీ విద్వేషాలు ఉండకూడదు

**- కాంగ్రెస్ పార్టీని చరిత్ర పుటల్లో చెరిపేసే యత్నం జరుగుతోంది**
**- ప్రతి వ్యక్తి వికాసం చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**
**- సిడబ్ల్యూసి కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి**

**మడకశిర టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త**



సభలో ప్రసంగిస్తున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

కాంగ్రెస్ పార్టీని చరిత్ర పుటల్లో చెరిపేసే కుట్ర జరుగ్ఁతోందని ఇది భాధాకరమైన విషయమని సిడబ్ల్యూసి కమిటీ మెంబర్ రఘువీరారెడ్డి పేర్కొన్నారు. తొలిసారిగా సిడబ్ల్యూసి కమిటీ మెంబర్‌గా రఘువీరారెడ్డి ఎంపికైన తర్వాత మడకశిరకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీశ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. సందర్భంగా పట్టణంలో సాయి మందిరం ఆవరణ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని చరిత్ర పుటల్లోనే చెరిపేసే విధంగాకుట్ర జరుగుతూ ఉందని చివరికి భారతావణికి సేవలు చేసిన నెహ్రూ, గాంధీ సైతం బలహీనులను చేసే దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా ఉండాలంటే ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఒకే ప్రభుత్వం ఉన్నప్పుడే సాధ్యమవుతుందని అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే జరుగుతుందని పరోక్షంగా ఆయన క ఆర్యకర్తలకు సంకేతాలు అందించారు. ప్రస్తుతం దేశంలో రాజకీయాలు విద్వేషాలతో ముడి పడడం చాలా బాధాకరమన్నారు. విబేధాలు ఉండాలే తప్ప రాజకీయంలో విద్వేషాలు ఉండకూడదని ఆయన తెలిపారు. ముఖ్యంగా రాహుల్ గాంధీని పార్లమెంట్ సభ్యత్వం నుంచి రద్దు చేయడమే కాకుండా 24 గటల్లో ఇల్లును సైతం ఖాళీ చేయించడం ఇది విద్వేషాలకు నిలయంగా మారిందన్నారు. రాహుల్ గాంధీకి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించడానికి తాను అండగా ఉండాలన్న సంకల్పంతోనే రీఎంట్రి ఇచ్చానన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో విజయకేతనం ఎగరవేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీతో జతకట్టడానికి 26 పార్టీలు ముందుకు వచ్చాయని అదే ఇండియాగా రూపుదిద్దుకుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలు, ఎస్సీలు, ఎస్టీలు, సీనియర్ సిటిజన్లు, బిసిలు, ఒక వసుధైక కుటుంబంగా ఉండటానికి అవకాశం ఉటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. అయితే జనం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి దేశానికి జరిగే నష్టాన్ని తెలుసు కుని సిడబ్ల్యూసీ కమిటీ ముందు ఉంచడమే లక్ష్యంగా తాను పని చేస్తానన్నారు. గతంలో మడకశిర రాష్ట్రానికి ఆలోచనా విధానంలో ఆదర్శంగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సభ విమర్శలకు వేదిక కాదు, ప్రజల్ని చైతన్యం చేసే సభ ని సుతి మెత్తగా తెలియజేశారు. నాకు పదవులు కొత్తకాదు కాంగ్రెస్ పార్టీ నాకు ఏడు సార్లు ఎమ్మెల్యే టికెట్టు ఇచ్చింది. డిసిసి ప్రెసిడెంట్‌గా, పిసిసి ప్రెసిడెంట్‌గా మంత్రిగా ఎంతో ఇచ్చింది మిగతా 4 లో



సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డికి గజమాలతో సన్మానిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి, పాల్గొన్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఎన్‌సిఒఆర్‌డి నార్కో కో ఆర్డినేటషన్ సెంటర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల నుండి ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా అనేది పరిశీలించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీ సమావేశాల్లో మత్తు పదార్థాల వాడకంపై తెలియచేయాలన్నారు. వాటిని వాడితే వచ్చే దుష్పరిణామాలపై ఎక్సైజ్, సెబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. బాలికల హాస్టళ్లలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. అందరి విద్యార్థులకు అవగాహన కల్పించేలా చూడాలని, ఇందులో డిఇఒ, డివిఇఒ, ఆర్‌ఐఒల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. మహిళా సంఘాలకు కూడా బాల్య వివాహాలపై సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై జెఎన్‌టియు, ఎస్‌కె యూనివర్సిటీల్లో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. రైల్వేస్టేషన్లలో గంజాయి రవాణాపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సెబ్ అడిషనల్ ఎస్‌పి రామకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ యుగంధర్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్‌రఫీ, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, డిటిడబ్ల్యుఒ అన్నాదొర, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ మీది...ప్రోత్సాహం మాది..!

**వార్త ప్రభావం**



స్వప్నకు ఆర్థికసాయమందించి అభినందిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి, దాత సీవీ రమణారెడ్డి

**తాడిపత్రి,ఆగస్టు25,ప్రభాతవార్త:**

నిరుపేద కుటుంబాల్లో దాగున్న ప్రతిభ వెలుగు చూసినప్పుడల్లా వారిని భుజం తట్టి ప్రోత్సహిస్తూ స్వచ్ఛంద సేవకులు సీవీ రమణారెడ్డి తన ఉదారతను చాటుకుంటున్నారు. ఈ నెల 19న 'జయంతో స్వప్నం సాకారమవుతున్న వేళ' అనే శీర్షికన 'వార్త' పత్రికలో వెలువడిన కథనానికి స్పందించిన సీవీ రమణారెడ్డి వైద్య విద్యార్థుల కుటుంబానికి ఆర్థిక సాయమందించి ప్రోత్సహించారు. యాడికిలోని ఆంజనేయస్వామి కాలనీకి చెందిన జయవర్ధన్,స్వప్న అనే పేదింటి విద్యార్థులు వైద్య విద్యకు అర్హత సాధించడంతో వారి భవిష్యత్తు అవసరాలకు సీవీ రమణారెడ్డి తన వంతు సాయంగా రూ. 1 లక్ష అందించారు. ప్రజా సంక్షేమ యాత్రలో భాగంగా కొట్టాలపల్లిలో ఉన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయాన్ని స్వప్నకు అందించారు. జయవర్ధన్‌కు ఇద్దరు ఎన్నారైలు, కొందరు స్థానిక దాతలు కలిసి రూ.65,500 లు, సీవీ రమణారెడ్డి రూ. 1 లక్ష అందించడంతో ఆ కుటుంబానికి మొత్తం రూ. 1,65,500 లు సాయమందినట్లైంది. తమ పిల్లలకు ఆర్థిక సాయం చేసిన దాతలకు, వారిని స్పందింప చేసిన 'వార్త' పత్రికకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యాశాఖలో గుట్టుగా అక్రమ డిప్యుటేషన్లకు సర్వం సిద్ధం

**- నిబంధనలకు పాతర- కలెక్టర్ ఆదేశాలు బేఖాతార్....**

**శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 25, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లాలోని విద్యాశాఖ కార్యాలయంలో నిబంధనలకు పాతరేస్తూ కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరుచేస్తూ సంబంధిత అధికారులు గుట్టుగా అక్రమ డిప్యుటేషన్లకు సర్వం సిద్ధం చేశారు. జిల్లా సర్వశిక్ష అభియాన్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 7 పోస్టులను నోటిఫికేషన్‌తో నిబంధనల మేరకు మెరిట్ ప్రాతిపదికన అర్హులైన వారిని ఎంపిక చేసి ఉన్నతాధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి వాటిని భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ కార్యాలయంలో ఓ సీనియర్ అసిస్టెంట్‌తో పాటు ఆ ఉన్నతాధికారి సైతం కుమ్మక్కై లోపాయి కారి ఒప్పందం మేరకు నిబంధనలకు నీళ్ళొదిలి 7 పోస్టులకుగాను, 3 పోస్టులను అక్రమ పద్ధతిలో భర్తీ చేసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలియవస్తున్నది. గత కొన్ని రోజుల క్రితం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు నోటిఫికేషన్‌తో అర్హులైన వారి జాబ్‌చార్ట్‌ల ఫైలును తయారు చేసి పెట్టమని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వాటిని బేఖాతరు చేస్తూ ఆ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 7 పోస్టులకుగాను ఒక ఎఎస్‌ఒ, ఒక ఎపిఒ, ఒక అసిస్టెంట్ ఐఇడి పోస్టులను మాత్రమే భర్తీ చేసేందుకు సర్వం సిద్ధం చేశారు. మెరిట్ జాబితాను తయారుచేయక అనర్హులకు అందలమెక్కించేందుకు ఆ అధికారులు చేస్తున్న ప్రయత్నాల పట్ల ఉపాధ్యాయ సంఘాల నేతలు మండిపడుతున్నారు. గుడిబండ,అమరాపురం, రొళ్ళ మండలాల్లోని ఉన్నత పాఠశాలలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులను అక్రమ పద్ధతిలో భారీ ముడుపులు పుచ్చుకొని భర్తీ చేసేందుకు సిద్ధమయ్యారన్న వాదనలు వినిపిస్తున్నాయి. మెరిట్ మేరకు అర్హులైన సీనియారిటీ ఉపాధ్యాయులకు అవకాశం లేకుండా అక్రమ పద్ధతిలో అనర్హులను అందలమెక్కించేందుకు ఆ అధికారులు చేస్తున్న ప్రయత్నాల పట్ల పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ కార్యాలయంలో ఓ సీనియర్ అసిస్టెంట్, మరో ఉద్యోగి క్రియా శీలకంగా వ్యవహరిస్తూ ఈ అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి విచారణ చేస్తే ఈ కారా ్యలయంలో అక్రమాల భాగోతం వెలుగు చూస్తుందని పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలే వ్యాఖ్యానిస్తున్నారు.

# జగన్ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం

**- రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ - మహిళలకు మహాశక్తి భరోసా**
**- కట్టకిందపల్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పెరుమాళ్ల స్వామీజీ**



మహిళలకు చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలను వివరిస్తున్న దృశ్యం.



ఎద్దులపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులతో పెరుమాళ్ల జీవానందరెడ్డి స్వామీజీ.

**పామిడి, ఆగస్టు 25 ప్రభాతవార్త**

జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ ద్వజమెత్తారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్న చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి శుక్రవారం సాయంత్రం మండల పరిదిలోని కట్టకిందపల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రజలకు వివరిస్తూ టిడిపిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబునాయుడు గ్యారెంటీ అన్నారు. మహిళలకు మహాశక్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. ప్రజలకు విద్యార్థులకు గడువులోపు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలను ఇవ్వలేని దుస్థితి వైసీపీ ప్రభుత్వంలో నెలకొందని విమర్శించారు. జగనన్న సురక్ష ద్వార ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఆఖరికి కరువు నిధులను సైతం పక్కదారి పట్టిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గృహనిర్మాణాలకు బిల్లులు చెల్లించటంలో కాలయాపన చేస్తూ నిరుపేదల ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో రాబోవు ఎన్నికల్లో ప్రజలకు టిడిపి ఇస్తున్న హామీలను వివరించేందుకు చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిండిన వారికి ఆడబిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్యనభ్యశిస్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుంబానికి ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలియజేస్తూ యువగళం మిగతా 4 లో

# అందరికీ ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఉన్నత విద్య చదివిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కళాశాల విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ అన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మహా జాబ్ మేళా- 2023కు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డిగ్రీ చదివిన ప్రతి విద్యార్థికి డిగ్రీ పట్టాతోపాటు ఉద్యోగ కార్డ్‌ను అందించాలనే ఉద్దేశ్యంతో జాబ్ మేళాను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థి తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండాలంటే వారికి మెరుగైన ఉపాధి అవసరమని తెలిపారు. అందుకే ఉన్నత విద్యలో సమూల మార్పులు తెస్తున్నామన్నారు. లైఫ్‌స్కిల్స్, నైపుణ్యాభివృద్ధి కోర్సులను సిలబస్‌లో భాగంగా చేస్తున్నా మన్నారు. ప్రభుత్వంకూడా 18-23 వయస ఉస య ఉవ తకు ఉన్నత విద్య అందించే లక్ష్యాన్ని కలిగి ఉందని, అది కూడా నాణ్యతతో కూడిన విద్య అందించడమే విజన్‌గా పని చేస్తోందన్నారు. ఉన్నత విద్య పరంగా చూస్తే అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానంలో ఉందన్నారు. నాణ్యత పరంగా చూస్తే మనం కొంత వరకు వెనుకబడి ఉన్నామని తెలిపారు. అందుకే పోటీ మార్కెట్‌లో విద్యార్థులను వివిధ మార్గాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ కళాశాలలను మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేయడంతోపాటు అధ్యాపకులను కాలోను గుణంగా బోధన పరంగా మెరుగు పరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అందుకే గత రెండేళ్ల కాలంలో అధ్యాపకులకు అధజక రకాల శిక్షణ తరగతులను నిర్వహించామని తెలిపా రు. భవిష్యత్తులో మరింతగా వారిని సన్నదద్ధం చేస్తే వారు విద్యార్థులను ఉపాధి పరంగా మెరుగుపరుస్తారని చెప్పారు. ఉన్నత విద్యలో కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అను గుణంగా సంస్కరణలను తీసుకురావడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముందున్నారన్నారు. ఈ జాబ్‌మేళాకు 3వేల మందికిపైగా హాజ రయ్యారు. 36 కంపెనీలు ఇందులో పాల్గొన్నాయి. కార్యక్రమంలోపి. అనిల్ కుమార్, నైపుణ్యాభివృద్ధి అధికారి రాజగపాల్‌రెడ్డి, నాగలింగారెడ్డి, ఆర్‌జెడి, డాక్టర్ సుధాకర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్, కయ్యూం, (నైపుణ్యాభివృద్ధి అధికారి), డాక్టర్ ఎం.లక్ష్మయ్య, ఎన్ఆర్‌సి ప్రిన్సిపాల్ (గుంతకల్లు) తదితరులు పాల్గొన్నారు.



జాబ్‌మేళా నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రజా స్వామ్య బద్ధంగా నిరసన కార్యక్రమం చేపడితే అరెస్టు చేస్తారా..

## - అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు నిర్మించాలి - పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో వైసీపీ ప్రభుత్వం ఆలసత్వం - అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఐ - జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో

అర్హులైన నిరుపేదలకు పక్కా ఇళ్లనిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ గుంతకల్లు పట్టణంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జగనన్న కాలనీల పేరుతో వైసీపీ ప్రభుత్వంచేపడుతున్న ఇళ్లనిర్మాణం తక్షణమే అమలు పరచాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ నాయకత్వంలో ఆ పార్టీ నాయకులు పేదల పక్షాన పోరాడేందుకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రం నుంచి గుంతకల్ బయల్దేరి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్‌ను శుక్రవారం ఆయన ఇంటి వద్దే పోలీసులు అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి వెంటనే పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీల పేరుతో వైసీపీ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టి నాలుగేళ్లు దాటు తున్నా ఇప్పటి వరకు పేదలకు పక్కా ఇళ్లు పంపిణీ చేసిన దాఖలాలు లేవని ఏకరువు పెట్టారు. గుంత క ల్లు, అనంతపురం, కూడేరు తదితర ప్రాంతాల్లో అర్హులైన నిరుపేదలకు జగనన్నక ఆల నీల పేరుతో ఇచ్చిన పట్టాలకు స్థలాలు చూపించి పక్కా ఇళ్లు త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అర్హులైన పేద ప్రజలను సమీ కరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరి ంచారు. ఈ నేపథ్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, మల్లికార్జున, ఎపి గిరిజన సమాఖ్య, రాష్ట్ర నాయకుడు రామాంజి నేయులు, నాయకులు మనోహర్, ఖాసీం, ఎఐఎస్ఎఫ్, జిల్లా అధ్యక్షుడు రమణయ్య, ఇతర నాయకులు, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జాఫర్‌ను పరా మర్శించారు.



జిల్లా కార్యదర్శి జాఫర్‌తో మాట్లాడు తున్న పోలీసులు

# ఒంగోలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా పదోన్నతిపై వెళ్లిన ఆదిలక్ష్మికి సన్మానం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లాశాఖ ఆధ్వర్యంలో అనంతపురంజిల్లాలోని రాయదుర్గం జిఆర్. శాఖా గ్రంథాలయాధికారిగా పని చేస్తూ పదోన్నతిపై ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా వెళ్లిన కాసు ఆదిలక్ష్మికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి, సభాధ్యక్షులు మాట్లాడుతూ.. ఆదిలక్ష్మి కార్యక్రమాలు నిర్వహించడంలో అందరి సహకారం తీసుకుంటూ నిర్వహణ సక్రమంగా చేసే వారని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్.ఎం.మోహన్‌రెడ్డి మాట్లా డుతూ.. గతంలో సేవా చైర్మన్లుగా పనిచేసినప్పుడు ఆదిలక్ష్మి ఎఫ్ఎసిగా పని చేశారని గ్రంథాలయాలకు ఎంతో సేవ చేశారని తెలిపారు. కార్యదర్శి పి.రమ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు గ్రేడ్ వన్ లైబ్రేరీగా పని చేసే అందరి మన్ననలుపొందారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో వచ్చిన సిబ్బంది ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగ సంఘం నాయకులు ప్రతాప్‌రెడ్డి, రవికుమార్‌నాయుడు, గోవిందు, శివశ ంకర్‌ప్రసాద్, శ్రీనివాసులు, రామాంజినేయులు, కమ్మన్న, భాస్కర్, ఇంతి యాజ్, వీరనారాయణరెడ్డి, ఖాజా మద్దీన్, భాష, కావేరి, జయరాం, వేణు గోపాల్ రాయుడు, జిల్లా వ్యాప్తంగా వచ్చిన గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.



ఆదిలక్ష్మిని సన్మానిస్తున్న దృశ్యం

# మహిళా పాడి రైతుల అభివృద్ధి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కృషి

## ఎంపిపి,వైఎస్ ఎంపిపి,జెడ్పీటిసి.

అనంతపురం రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలోని మహిళా పాడి రైతుల అభివృద్ధికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎంతో కృషి చేయడం జరుగుతుందని ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,జెడ్పీటిసి చంద్రకుమార్ పేర్కొన్నారు.శుక్రవారం అనంత రూరల్ మండలం చియ్యేడు, పూలకుంట,కొడిమి,నరసనయకుంట గ్రామాల్లో డిఆర్‌డిఏ అధికారులు, బ్యాంక్ అధికారులు మహిళా పాడి రైతులు పాడి పశువులు కొనుగోలు చేయుటకు రుణ మేళ కార్యక్రమం నిర్వహించారు.చియ్యేడులో నిర్వహించిన రుణ మేళ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,జెడ్పీటిసి చంద్రకుమార్ హాజరై మాట్లాడుతూ మహిళా పాడి రైతులు పాడి పశువులు కొనుగోలు చేయడానికి బ్యాంక్ అధికారులు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడి లోన్స్ మంజూరుకు ప్రోత్సహిస్తు మహిళా పాడి రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు.పాడి రైతులతో పాటు డ్వాక్రా మహిళాలను పాడి పశువులు పెంపుకు డిఆర్‌డిఏ ,వైకేపి అధికారులు కృషి చేయడం చాలా మంచి నిర్ణయం అన్నారు. అధికారులు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలోని మహిళా పాడి రైతులకు పాడి పశువులు కొనుగోలు చేయడం కోసం గ్రామాల్లో రుణ మేళ నిర్వహించి మహిళా పాడి రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు రూరల్ గ్రామాల్లో రుణా మేళ కార్యక్రమాలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేసి వారికి బ్యాంక్‌లు ద్వారా పాడి పశువులు కొనుగోలుకు మహిళా పాడి రైతులకి స్వల్పకాలిక రుణాల కింద రూ.50 వేలు,మహిళా డెయిరీ సహకార సంఘాలకు బుణ సదుపాయం కింద రూ.50 వేలు అందివ్వడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక రుణాల కింద నాబార్డు వారి సూచన మేరకు గరిష్టముగా మహిళా పాడి రైతులకి ఒక్క ఆవు కొనుగోలుకు రూ.74, 430,ఒక్క గేద కొనుగోలుకు రూ.91,170 రుణ సదుపాయం అందజేయడం జరుగుతుందని ఈ అవకాశంను ప్రతి ఒక్క మహిళా పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నల్లప్ప,చియ్యేడు బ్యాంక్ మేనేజర్, ఉప సర్పంచ్ చంద్రాప్ప,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చలపతి, సిసిలు సత్యనారాయణ, శేఖర్,యనిమేటర్స్,మహిళా పాడి రైతులు,డ్వాక్రా మహిళాలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి.



సమావేశానికి హాజరైయిన డ్వాక్రా మహిళాలు.

# జెఎల్ పదోన్నతులు సాధించుకుంటాం - అంతర్జాల సమావేశంలో ఎన్‌టిఏ ఉద్ఘాటన

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఈ రోజు ఎన్‌టిఏ (నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్) అంతర్జాలంలో ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్ల పదోన్నతులు..సమాలోచన సమావేశం నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయుల సమావేశంలో ఉపాధ్యాయులకు దక్కాల్సిన పదోన్నతుల సాధనకై తీవ్రతరమైన ఉద్యమాన్ని నిర్మించాలని ఉద్ఘాటించింది. కార్యచరణను ఆదివారం ప్రకటిస్తుందని నిర్ణయించింది. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగటి శ్రీనివాసరావులు మాట్లాడుతూ.. అన్ని విధాలుగా ఉద్యమాన్ని తీవ్రతం చేయాలని లేనిపక్షంలో అది చారిత్రాత్మక తప్పిదమవుతుందని పేర్కొన్నారు.

కాంట్రాక్టు లెక్చరర్ల క్రమ బద్ధీకరణ భవిష్యత్తులో పెద్ద అగాధంగా, సాంప్రదాయంగా మారి ఉపాధ్యాయుల పాలిట గొడ్డలి పెట్టుగా మారుతుందని విశదీకరించారు. క్రమబద్ధీకరణ సరియైనది కాదని వివరించారు. ఈ కార్యక్రమంలో టివి. రామకృష్ణ, ప్ర భాకర్‌రావు, బోనెల రమేష్, రామరాజు, సింహాద్రి నాయుడు, కుటుంబ రావు, బాబునాయుడు, వెంకట్, సురేష్, రామారావు, లక్ష్మీనారాయణ చౌదరి, నాగలక్ష్మి, విజయకుమారి, విజయలక్ష్మి భానుమతి, శిరీష్ దేవి పాకలపాటి లక్ష్మి, మానవ బళ్ల మడి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంక టరమణ, అర్జునుడు, లోతు గడ్డ, చందు, మనోహర్, ప్రవీణ్‌కుమార్, నరసింహా, బుర్ర శ్రీనివాస్‌రావు, కృష్ణంరాజు, పద్మశేఖర్, సాయి శంకర్, గోవిం దరాజు, భువనత్‌కృష్ణ, వెంకట భాస్కర్, పూజారి గోవిందరావు, శ్రీనివాస్ నాగేంద్రరెడ్డి, సత్యనారాయణ, రామలింగస్వామి, విద్యా సాగర్, జావిద్ అహ్మద్, వందలాది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు

## రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

గ్రామంలోని ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండలంలోని రుద్రంపేట పంచాయితీలో దోమల నివారణ కోసం పాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ మాట్లాడుతూ రుద్రంపేట పంచాయితీలో నివాసించే ప్రజలు డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ లాంటి రోగాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకుని దోమలు కుట్టకుండా దోమల నివారణ కోసం గ్రామ మొత్తం పాగింగ్ నిర్వహించడం జరిగిం దన్నారు. అదే విధంగా గ్రామ ప్రజలు ఆరోగ్యశాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటించి ఆరోగ్యాలలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



పాగింగ్ చేయిస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

# ద్వాక్రా సంఘ భవనం చూటు గోడ ఏర్పాటు చేయాండి

## ప్రజాప్రతినిధులను కోరిన డ్వాక్రా మహిళాలు - 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన వైఎస్.ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి

అనంతపురం రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామంలో గల డ్వాక్రా మహిళాలు స్వంతంగా నిర్మిస్తు కున్న సంఘం భవనం చూటు గోడ,అదే విధంగా బాత్‌రూములు ఏర్పాటు చేయాలని డ్వాక్రా సంఘాల మహిళాలు ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, వైఎస్. ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,జెడ్పీటిసి చంద్రకుమార్‌లకు అర్జీ అందజేసి కోరారు.ఈ సందర్భంగా వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి స్పందిస్తు మీ సమస్యను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి దృష్టికి తీసుకపోయి 15 రోజుల్లో ద్వాక్రా సంఘం భవనం చూటు గోడ నిర్మాణ పనులు,అదే విధంగా బాత్ రూములు ఏర్పాటు పనులను ప్రారంభిస్తామని ద్వాక్రా సంఘాల మహిళాలకు హామీ ఇచ్చారు. ఈ గ్రామంలోని ద్వాక్రా సంఘాలు రూ 20 కోట్ల మేర టన్నవర్ చేయడమే కాక పొందుపులో 50 లక్షలు నిలువ ఉంచి రూరల్ మండలంలోనే మొదటీ స్థానంలో నిలిసి రాష్ట్ర,కేంద్ర స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకుని మండలంలోని అన్నీ సంఘాలకు ఆదర్శంగా నిలవ ఒవడం ఎంతో గర్వకారమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నల్లప్ప,ఉప సర్పంచ్ టీ. చంద్రాప్ప,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చలపతి,సిసి శేఖర్,ద్వాక్రా సంఘాల మహిళాలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రతినిధులకు అర్జీ అందిస్తున్న డ్వాక్రా మహిళాలు.

# వడ్డెర్లకు అండగా ఉంటాం.. ఎమ్మెల్యే స్థానాలు కల్పిస్తాం

## - వడ్డెర నేతలతో చర్చించిన అధినేత చంద్రబాబు

అనంతపురం అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ వడ్డెర్లకు అండగా ఉండటమే కాకుండా ఈ సారి ఎన్నికల్లో రెండు అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు అవకాశం కల్పిస్తామని అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీనిచ్చినట్లు ఉమ్మడి వడ్డెర సంక్షేమ సంఘం నేతలు దళవాయి వెంకటరమణ, వడ్డే సిమెంట్ పోలన్నలు తెలిపారు. ఈ సారి జరగబోయే ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గం వడ్డెర్లకు కేటాయించాలంటూ బయోడేటా సమర్పించిన నేపథ ్యంలో అధినేత చంద్రబాబు నాయుడు స్పందిస్తూ.. దళవాయి వెంకటనారాయణ, సిమెంట్ పోలన్నలను పిలి పించుకోవడంతో వారు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారితో అధినేత చర్చించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వడ్డెర్లకు సముచిత స్థానం కల్పిస్తామని, పుట్టపర్తితో పాటు మరో అసెంబ్లీ స్థానం కేటాయి స్తామని, పుట్టపర్తి కచ్చితంగా వడ్డెర్లే టికెట్ ఇస్తామని చంద్ర బాబునాయుడు హామీ ఇచ్చినట్లు దళవాయి వెంకటనారాయణ, సిమెంట్ పోలన్నలు మీడి యాకు తెలిపారు. అన్ని విధాలా అండగా టీడీపీ ఉంటుందన్నారు. చంద్రబాబును కల సిన వారిలో వడ్డెర సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు జెరిపిటి కృష్ణమూర్తి తది తరులు ఉన్నారు.



చంద్రబాబునాయుడుతో మాట్లాడుతున్న వడ్డెర నేతలు

# ఆలయ అభివృద్ధి పనులకు రూ.1.40 కోట్ల నిదులు

## - నిధుల మంజూరులో గుంతకల్లు ఎమ్మెల్యే వైవీఆర్ కృషి అమోఘం

పామిడి, ఆగస్టు 25 ప్రభాతవార్త

శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం గర్భగుడి, గోపురం పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.40 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు దేవాలయ ఈఓ క్రిష్ణయ్య, ధర్మకర్తల మండలి చైర్మెన్ మురళీధర్ పేర్కొన్నారు. విజయవాడలోని దేవాదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయ గర్భగుడి, గోపురం పునర్నిర్మాణం కోసం సాధారణ నిధుల నుండి నిధులను మంజూరు చేస్తున్నట్లు శుక్రవారం ఉత్వర్వులు జారీ చేయటం జరిగి ందన్నారు. ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయించటంలో గుం తకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి చేసిన కృషి మరువలేదనిదని కొనియాడారు. ప్రసిద్దిగాంచిన పురాతన దేవాయలమైన శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి పాటుపడుతామని ధర ్మకర్తల మండలి ప్రమాన స్వీకా రోత్సవం రోజున ఇచ్చిన హామి మేరకు ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి రూ.1.40 కోట్ల నిధులను మంజూరు చేయించటం గర్వించదగ్గ విషయం అంటూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఈఓ క్రిష్ణయ్య, ధర్మకర్తల మండలి చైర్మెన్ మురళీధర్ వెల్లడించారు.

# నగరంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి - మేయర్ వసీం

అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ మహ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నగరంలోని 39, 41 డివిజన్ల పరిధిలో రూ. 20. 30 లక్షల వ్యయంతో జీజీఎంపి నిధులతో చేపడుతున్న సిమెంట్‌రోడ్డు, డ్రైనేజీ పనులను శుక్రవారం నగర మేయర్ మహ్మద్ వసీం పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మ హ్మద్ వసీం మాట్లాడుతూ.. త్వరితగతిన, నాణ్యతతో పనులు పూర్తి చేసేలా అధికారులు చూడాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామి రెడ్డి కృషితో నగరంలో రూ.800 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరానికి రూ.25 కోట్ల స్పెల్ గ్రాంట్స్ విడుదలయ్యాయన్నారు. రూ.25 కోట్ల స్పెసల్ నిధులతో నగరంలో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, కల్వర్టుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మేయర్ వసీం పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్ కమల్‌భూషణ్, నాయకులు చింత కుంట మధు, రాధాకృష్ణ, ఖాజా, సురేష్, జీలాన్, హిదాయతుల్లా తోపాటు అధికా రులు పాల్గొనా న్నరు.



రోడ్లను పరిశీలిస్తున్న మేయర్

# శ్రీ చైతన్య పాఠశాలలో వైభవంగా వరలక్ష్మి పూజ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

శ్రీ చైతన్య పాఠశాలలో వైభవంగా వరలక్ష్మిపూజ నిర్వహించారు. కోర్ట్ రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో వరలక్ష్మి పూజను దీపారాధనతో ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారంభజంచారు. శ్రావణ మాసంలో రెండు శుక్రవారం రోజు వరలక్ష్మి పూజను హిందువులు ఎంతో నిష్టతో భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని తెలిపారు. మన భారతీ య ఆచారాలు సాంప్రదాయ పద్దతులు ఇతర దేశాలు కూడా పాటిస్తాయని తెలిపారు. లక్ష్మీదేవి పూజ చేయం వలన అమ్మవారి కరుణాకటాక్షం మనపై ఎప్పుడూ ఉంటుందని విద్యార్థులను, ఉపాధ్యా యులను ఉద్దేశించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, డీన్లు సిరాజుద్దీన్, అప్పలనాయుడు మహేష్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏఓ గోపాల్ ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్లు నీరజ భారతి, తేజస్విని అధ్యాపక బృందం పాల్గొన్నారు.



వరలక్ష్మిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

# కరువు సహాయక చర్యలు చేపట్టండి

## - ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్

శింగనమల, ఆగస్టు 25 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ఎండిపోతున్న పంటలను కాపాడి తక్షణమే కరువు సహాయక చర్యలను చేపట్టాలని, ఏపి రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో మట్లగొంది, సలకం చెరువు గ్రామాల్లో వర్షాలు లేక ఎండుతున్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల హెక్టార్లలో వేరుశనగ, పత్తి, కంది, జొన్న, కొర్ర, పొద్దు తిరుగుడు, సజ్జ తదితర పంటలు సాగు చేశారని, అయితే సకాలంలో వర్షం కురవక పంటలన్నీ ఎండిపోతున్నాయన్నారు. ఇప్పటికే వర్షం లేక వేరుశనగ పంట పూర్తిగా ఎండిపోయిందని, ఎకరాకు 20వేల వరకు రైతులు పంట పెట్టుబడి పెట్టారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎకరాకు 25వేలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపి పంటల భీమా వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమ ంలో ఏపి రైతు సంఘం శింగనమల నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు మధు యాదవ్, రాము, టి.రామాంజినేయులు, కుళ్లాయప్ప, నాగభయన్న, రాజు, భయన్న, సూర్యనారాయణ, రాజేంద్ర, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



ఎండిన వేరుశనగ పంటను పరిశీలిస్తున్న దృశ్యం

# ఎన్‌ఎంఎంఎస్-2023కి దరఖాస్తులు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఎన్‌ఎంఎంఎస్-2023 విద్యా సంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్‌మెరిట్ స్కాలర్‌షిప్-కం-పరీక్ష ఎన్‌ఎంఎంఎస్ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నది. డిసెంబర్ 3న రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించబడును. ఈ పరీక్ష రాయుటకు రాష్ట్రంఒలని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆదర్శ పాఠశాలల్లో ఈ సంవత్సరం 8వ తరగతి చదువుచున్న విద్యార్థులు అర్హులు పరీక్ష రుసుము జనరల్, బిసి విద్యార్థులకు రూ.100, ఎస్‌టి, ఎస్‌సిలకు రూ.50, ఆన్‌లైన్ దరఖాస్తులు ఈ నెల 10 నుంచి అందుబాటులో ఉంటాయని ప్రబుత్వ పరీక్షల సహాయ కమిషనర్ జిల్లా విద్యాశాఖాధికారి హెచ్.గోవిందనాయక్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న తెలుగుదేశం పార్టీ

రాప్తాడు, ఆగస్టు 25 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలం మండల సోషల్ మీడియా తరపున నారాలోకేష్ రెండు రోజుల క్రితం, అంతకు ముందు కూడా పాదయాత్రలో మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు ఏ కార్యకర్త మీద ఎక్కువ కేసులు ఉంటాయో వారికే నామినేటెడ్ పదవులు ఇస్తాం అని కార్యకర్తలను రెచ్చ గొట్టే విధంగా శాంతి భద్రతలను కలిగించే రాష్ట్రంలో అల్లర్లు సృష్టించే విధంగా ప్రేరేపిస్తున్నారు. అందులోభాగంగా తంబళ్లపల్లి పుంగనూరు మాచర్ల లాంటి సెన్సిటివ్ నియోజకవర్గాల్లో గొడవలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఇదికూడా ఎ క్కువ జరిగే ప్రమాదం ఉంది. కాబట్టి దయచేసి మా కంప్లైంట్‌ను పరిగణలోకి తీసుకుని నారా లోకేస్, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు, ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసేవారు మీద తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. సత్యసాయి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ బిల్లే అభిలాష కురుబ, చిరుతల నరేష్, గంజి అభిలాష, మారుతి పాల్గొన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

# ఓటర్ జాబితా పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి

## - గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర

పామిడి, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఓటర్ జాబితా పరిశీలినను బిఎల్‌ఓలు పకడ్బందీగా చేపట్టాలని గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర ఆదేశించారు. మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం ఫామ్-6, ఫామ్-7 చేర్పులు, తొలగింపు ప్రక్రియపై బిఎల్‌ఓలకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ రవీంద్ర మాట్లాడుతూ వత్తిళ్ళకు తలొగ్గి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. బిఎల్‌ఓలు, ఎన్నికల సూపర్‌వైజర్లు ఇంటింటికి వెళ్ళి ఎంతమంది ఓటర్లు ఉన్నారు.. జాబితాలో వారి పేర్లు ఉన్నాయా.. అంటూ క్షుణ్ణంగా పరిశీలి స్తూనే వారి వివరాల సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని నిర్లక్ష్యా న్ని ఉపేక్షించమని చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్‌రావు, తహాశీల్దార్ సునీతాబాయి, డిటి లక్ష్మీనారాయణరెడ్డి, ఆర్ఐ క్రాంతికుమార్, గ్రామపంచాయతీ ఈఓ చంద్రశేఖర్, విఆర్‌ఓలు, ఎన్నికల సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర

# వాటర్‌షెడ్డు ఆధ్వర్యంలో బెంచిల ఏర్పాటు

## - వైకాపా మండల కన్వీనర్ పట్నం నగేష్

శింగనమల, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామ పరిధిలో వాటర్ షెడ్డు ద్వారా బెంచిలు ఏర్పాటు చేసినట్లు వైకాపా మండల కన్వీనర్ పట్నం నగేష్ తెలిపారు. శుక్రవారం వాటర్‌షెడ్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ గంగాధర్, డీలర్ మల్లికార్జునరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ పట్నం నగేష్‌లు దగ్గరుండి పంచాయితీ పరిధిలో పబ్లిక్ స్థలాల్లో 40 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




బెంచిలు ఏర్పాటు చేసిన దృశ్యం

# మార్కెట్‌లోకి నూతన హీరో గ్లామర్ బైక్

అనంతపురం కల్చరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఓల్డ్ ఈజ్ గోల్డ్ అనే తరహాలో పాత మోడల్ బైక్‌ను బిఎస్-6గా నూతన హీరో గ్లామర్ బైక్ మార్కెట్‌లోకి రావడం పట్ల కష్టమర్లు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని సి.తిప్పయ్య మోటార్స్ షో రూమ్ అధినేత సి.కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. శుక్రవారం నూతనంగా వచ్చిన బైక్‌ను సి.కొత్తపల్లికి చెందిన సాకే జనార్ధన్ అనే వ్యక్తి తొలి వాహనాన్ని కొనుగోలు చేశారు. షోరూం అధినేత సి.కళ్యాణ్ చేతులు మీదుగా అందజేశారు. ఈసందర్భంగా సి.కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. అత్యాధునికంగా తయారు చేసిన హీరో గ్లామర్ బిఎస్-6 వాహనం ఆకట్టుకునేలా రూపొందించారన్నారు. మంచి మైలేజ్ మంచి వాహనం అతి తక్కువ మెయింటెనెన్స్‌గా కష్టమర్లకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇప్పటికే దాదాపు వంద బైకులు బుకింగ్ కావడం విశేషమని అధినేత తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ రోషన్, అకౌంటెంట్ సుబ్రహ్మణ్యం, వాటర్ వాష్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, సీనియర్ మెకానిక్ నాగేశ్వరరెడ్డి, శ్రీరాములు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పీడీఐ మురళీ, మహేష్, పిడిఐ ఇన్‌చార్జ్ హరికృష్ణ, తిప్పయ్య మోటార్స్ మెకానిక్స్ అండ్ వర్కర్స్ పాల్గొన్నారు.

# టిటిడి బోర్డు మెంబర్‌గా అశ్వత్థనాయక్

అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా అనంతపురం రిటైర్డ్ రైల్వే సూపరింటెండెంట్ అశ్వత్థనాయక్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం రైల్వే సూపరిటెండెంట్‌గా ఉన్నప్పుడు, పదవి విరమణ తర్వాత నాయక్ నిత్యం అనంతపురం జిల్లా ప్రజలతోనూ వివిధ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో సత్సంబంధాలు కనొసాగిస్తూ అనంతపురం జిల్లాకి చేసిన సేవలు అపారమైనవి. ఈ సందర్భ ంగా పలువురు ప్రముఖులు అధికారులు, బంధుమిత్రులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



అశ్వర్థనాయక్

# శ్రీ సత్యసాయి వాటర్ సప్లైయి కార్మికులు సమ్మెబాట

బుక్కరాయసముద్రం, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా శ్రీ సత్యసాయి వాటర్ సప్లైయి ప్రాజెక్టు కార్మికులకు గత 5 నెలల నుండి జీతాలు చెల్లించలే దని ట్రేడ్ యూనియన్ సత్యసా యి వాటర్ సప్లైయి కార్మికులు రాఘవేంద్రచారి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగ ఆయన మాటాడుతు జీతాలు చెల్లించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి విన్నవించుకున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలేదన్నారు. చివరికి సంబందిత జెసిఎల్,ఎసిఎల్ కూడ కార్మికుల భాదలను విన్న వించుకున్న పట్టించుకోవడంలేదన్నారు.జీతాలు చెల్లించేంత వరకు జిల్లా వ్యాప్తంగ ఉన్న 572 మంది వాటర్ సప్లైయిని బంద్ చేసి సమ్మెను కొనసాగిస్తామన్నారు.ఈ సమ్మెలో దేవదాస్,లక్ష్మన్న,నల్లప్ప,నాగరాజు, పెద్దన్న, భాస్కర్,కుమార్,నాయుడు తదితిరులు పాల్గొన్నారు.




సమ్మెలో పాల్గొన్న శ్రీ సత్యసాయి వాటర్ సప్లైయి కార్మికులు

# ఎస్కేయూలో నాలుగు లైన్ల రోడ్లు

ఎస్కేయూ,ఆగస్టు 25,ప్రభాతవార్త: ఎస్కేయూలో నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి అధికారులరు ఆదేశిం చారు. అలాగే విగ్రహాల నిర్మాణానికి చేసట్టవలసిన చర్య లు గురించి ఇంజనీరింగ్ సిబ్బం దికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



నాలుగు లైన్ల రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

04ATP25_04ATP25.qxd 25-08-2023 PM 11:18 Page 1



## నాయకుల నివాసాల్లో మంత్రి బిజీ..బిజీ



నవీన్ నివాసంలో మంత్రి పెద్దిరెడ్డి



కొండూరు వేణుగోపాల్‌రెడ్డి కుటుంబసభ్యులతో మంత్రి

హిందూపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం హిందూపురంలోని ఆ పార్టీ నాయకుల నివాసాలకు వెళ్లి బిజీ బిజీగా గడిపారు. మంత్రి వెంట పార్టీ ఇన్‌చార్జ్ దీపిక, గుడ్డంపల్లి వేణురెడ్డి వున్నారు. వైసిపి కార్యాలయం ప్రారంభం అనంతరం కొండూరు వేణుగోపాల్‌రెడ్డి నివాసానికి వెళ్లి తేనేటి విందు స్వీకరించారు. అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కొండూరు వేణు కుటుంబసభ్యులతో కలిసి మంత్రి కొద్దిసేపు ముచ్చటించారు. వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు. లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్‌కుమార్ నివాససానికి వెళ్ళి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అక్కడికి వచ్చిన చర్చి ఫాస్టర్లతో పలు సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అక్కడి నుండి ఎపి ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ ఇంటికి వెళ్లిన మంత్రికి ఘనస్వాగతం పలికారు. మడకశిర నియోజక వర్గంలో అక్కడ ఎమ్మెల్యే తిప్పేస్వామి, జెడ్‌పిటిసి అనంత్ మధ్య వున్న వివాదాన్ని కొన్ని రోజుల క్రితమే పరిష్కరించగా తాజాగా మంత్రి సమక్షంలో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి సభ్యున్ని వైసిపిలోకి చేర్చుకున్నారు.

ఈ కార్య క్ర మంలో పట్టణ, మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఆ తరువాత మున్సి పల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు. పార్టీ అభివృద్ధి, మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు నిధుల ఆవశ్యకతపై మంత్రికి బలరామిరెడ్డి వివరించారు. తరువాత మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని నివాసంలో తేనేటి విందు స్వీకరించి అక్కడి నుండి త్యాగరాజ నగర్ వెళ్లి వెంట్రుకల ఆనంద్ నివాసానికి వెళ్లి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసమ్మతి నేతలతో బేటీ అయిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



అసమ్మతి నేతలతో మాట్లాడతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మడకశిర టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే వైసి తిమ్మారెడ్డి విగ్రహావిష్కరణకుమంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం ముగిసిన తర్వాత రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, రాష్ట్రకార్యదర్శి గోవర్దన్‌రెడ్డి, స్వగృహాలకు వెళ్లి స్వయంగా నేతతో ముచ్చటించారు. రవిశేఖర్‌రెడ్డి స్వగృహంలో ఆయనతో పాటు అమరాపురంసర్పంచు వాగేష్, గోవర్దన్‌రెడ్డి, రంగేగౌడ్, శివకుమార్ లతో రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. గోవర్దన్‌రెడ్డి స్వగృహంలో సైతం ఈ నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కూడా పిలవాలని భ్రావించినప్పటికీ చివరి నిమిషంలో వద్దులే మళ్లీ మాట్లాడుతాఅనిమంత్రి భావించి ఉన్న నేతలతోనే మాట్లాడి వెనుతిరిగారు. అయితే మంత్రి మడకశిర నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగురవేయ డానికి ఇప్పటి నుంచినే దిద్దుబాటు చర్యలు చేపట్టారు అన్న భావన కార్యకర్తల్లో ఏర్పడింది. నేతలందరినీ ఒక్కతాటిపై నడిపించడానికి యత్నించారా అన్న విషయంపై కూడా చర్చ జరుగుతూ ఉంది. మరోవైపు అసమ్మతి నేతలు అంతా అభ్యర్థి మార్పును కోరుతున్నట్లు తెలు స్తోంది. అందులోనూ స్థానిక ంగా ఉన్న అభ్యర్థుల, విషయాలను కూడా ప్రస్తావిం చినట్లు, ఆ పార్టీ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది. నియోజకవర్గ పరిశీలకుడైన పోకుల అశోక్‌బాబు ఉండడంతో పార్టీ పరిస్థితి పైనే మంత్రి దిశ నిర్దే శం చేసినట్లు తెలుస్తోంది.

## సచివాలయాల్లో జోరుగా వసూళ్లు

### - చోద్యం చూస్తున్న అధికారులు - గ్రామస్తులు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

బొమ్మనహాల్, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల పరిధిలోగల సచివాలయాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత పథకం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి సచివాలయ ఉద్యోగులు డబ్బులు వసూలు చేస్తున్నారని ఎంపిడిఓ షకీల బేగంకి బొమ్మనహాళ్ గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రతి గ్రామంలోనూ కొత్త, పాతవారు నూతనంగా అప్‌లోడ్ చేసుకుంటేనే చేయూత పథకం వర్తిస్తుందని ప్రభుత్వ ప్రకటన విడుదల చేసింది. నిరుపేదలైన మహిళలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇంటికి చేర్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సచివాలయ అధికారులు నీరుగారుస్తున్నారని, మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత పథకం కింద గతంలో 3,200 మంది మంజూరైనట్లు ఎంపిడిఓ తెలిపారు. ప్రస్తుతం ఈ పథకం ద్వారా దరఖాస్తు వచ్చిన ప్రతి లబ్దిదారుని నుంచి వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ ఒక్కొక్కరి వద్ద నుంచి 1000 రూపాయలు వసూలు చేశారని, స్థానికులు అన్నారు. గ్రామాల వారీగా బండూరు పాతవి 248, కొత్తవి 20 మంది, బొల్లనగుడ్డం పాతవి 261, కొత్తవి 15, బొమ్మనహాళ్ పాతవి 218, కొత్తవి 22, దర్గాహొన్నూరు-1 పాతవి 239, కొత్తవి 30, దర్గాహొన్నూరు -2 పాతవి 135, కొత్తవి 15, ఏలంజి పాతవి 189, కొత్తవి 10, గోవింద వాడ-1 పాతవి 328, కొత్తవి 22, గోవిందవాడ-2 పాతవి 116, కొత్తవి 11, లింగదహాల్ పాతవి 157, కొత్తవి 9, నేమకల్లు పాతవి 164, కొత్తవి 10, శ్రీధరఘట్ట పాతవి 300, కొత్తవి 31, ఉంతకల్లు పాతవి 216, కొత్తవి 18, గోనేహాళ్ పాతవి 176, కొత్తవి 17, ఉద్దేహాళ్ పాతవి 281, కొత్తవి 20 వీరందరివీ ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు అధికారుల ద్వారా తెలిసింది. సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందిస్తూ స్వలాభాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను నేరుగా అధికారులే నీరుగారుస్తుంటే కంచే చేను మేసినట్లు ఉందని వారు అన్నారు. పై విషయమై ఎంపిడిఓ షకీలా బేగంను వివరణ కోరగా అవినీతికి పాల్పడిన వారిపై విచారించి చర్యలు తీసుకుంటామని దాటవేశారు.

## ప్రతి విద్యార్థి ఉద్యోగంతోనే కళాశాల నుండి బయటికెళ్లాలన్నదే లక్ష్యం..!

### - రాష్ట్ర ఉన్నత విద్యా కమీషనర్ డా॥పోలా భాస్కర్ - 168 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో ప్రత్యేక జాబ్ పోర్టల్ - ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆకస్మికంగా తనిఖీ



అధ్యాపకులతో మాట్లాడుతున్న డా॥పోలా భాస్కర్

ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త

డిగ్రీలో చేరి పట్టా తీసుకొనే ప్రతి విద్యార్థికి ఉద్యోగాలు కల్పించాలన్నదే ఉన్నత విద్యాశాఖ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కమీషనర్ డా॥పోలా భాస్కర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఉరవకొండ ప్రభు త్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్రంలోని 168 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో ప్రత్యేక జాబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ పోర్టల్‌లో ఫైనల్ ఇయర్ విద్యార్థులు తమ చదువు, వ్యక్తిగత నైపుణ్యాల గూర్చి నమోదు చేసుకుంటే వారి చదువులకు అనుగు ణంగా ప్రైవేటు కంపెనీలతో సంప్రదించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డిగ్రీ పూర్తి అయ్యేలోగా ప్రతి విద్యార్థికి 100శాతం ఉద్యోగం కల్పిస్తామని వారిలో నమ్మకాన్ని నింపి చైతన్యం చేస్తామన్నారు. ఈ విద్యాసంవత్సరం ముగిసేలోగా రాష్ట్రంలో 10వేల మంది డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలని ముందుకెళుతున్నామని కమీషన్ చెప్పారు. ఇందుకోసం విద్యార్థులను ఎలా చైతన్యం చేసి ఉద్యోగాలకు సంసిద్దులను చేయాలి, పోర్టల్‌లో వారి వివరాలు ఎలా నమోదు చేయాలన్న విషయాలపై అధ్యాపకులకు అవగాహన కల్పించడానికి 8 నుండి 10 కళాశాలలను కలిపి ఎన్‌ఆర్‌సీ సెంట ర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో 500 ప్రైవేటు కంపెనీలతో జాబ్ పోర్టల్‌ను అనుసంధానం చేయా లని లక్ష్యంగా పెట్టుకున్నామ న్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశా లల్లో గత ఏడాది నుంచి ప్రవే శాలు తగ్గుతున్నా యని దీనికిగల కారణాలను తెలుసుకో వడానికి ప్రత్యేక ఎక్స్ పర్ట్ ఏజెన్సీతో సర్వే చేయిస్తా మని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు వ్యక్తిగత నైపుణ్యాలు కలిగివున్న పుడే ఉద్యోగాలు సులువుగా లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఉరవకొండ కళాశాలలో ఫైనల్ ఇయర్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, అందులో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని కమీషన్ ఆరా తీశారు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రా మకృష్ణ మాట్లాడుతూ వివిధ కోర్సుల్లో ఫైనల్ ఇయర్‌లో 187 మంది విద్యార్థులు ఉండగా 147 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని మిగిలిన 40 మందికి కూడా కల్పించడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతున్నామని కమీషనర్ డా॥పోలా భాస్కర్‌కు వివరించారు.


## జగనన్న కాలనీలో ఈ నెల 30న సామూహిక గృహ ప్రవేశాలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలి - జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

గోరంట్ల,ఆగస్టు 25,ప్రభాతవార్త: 30 రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య మంత్రి సామూహిక గృహప్రవేశాలను చేపట్టనున్న నేపథ్యంలో జిల్లాలోని మండలంలోని మల్లాపల్లి కాలనీలో సామూహిక గృహ ప్రవేశాలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను అదేశించారు.శుక్రవారం గోరంట్ల మండలం మల్లాపల్లి జగనన్న కాలనీలో హౌసింగ్ అధికారులు,ఆర్‌డబ్ల్యూఎస్ ప ంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ తదితర అధికారులతో కలసి కలెక్టర పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర మాట్లా్డుతూ జగనన్న కాలనీలో ఈ నెల 30న సామూహిక గృహప్రవే శాలకు పూర్తి స్థాయిలో సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు.వివిధ దశలలో ఉన్న గృహాలను పూర్తి స్థాయిలో గృహప్రవేశాలకు సిద్దం చేయాలని తెలిపారు. కాలనీలో అన్ని ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు,మ్యాజిక్ సోక్ పిట్‌ల ఏర్పాటు,కాలనీ అంతర్గత రోడ్లు,నీటి వసతి కల్పించేదుకు చర్యలు చేపట్టాలని,కాలనీ ముఖ ద్వారం వద్ద ఆర్చి నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని పునుల్లో ఎక్కడా జాప్యం లేకుండా సత్వరమే పూర్తయ్యేలా అవసరమైన అన్ని చర్యలు వేగంగా చేపట్టాలని ఇళ్లకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారు లకు,కాంట్రాక్టర్‌కు సూచించారు.మల్లాపల్లి మిట్ట హౌసింగ్ కాలనీకి ఈ లేఔట్ నందు 287 ఇళ్ల ఉన్నాయని తెలిపారు. 106 ఇళ్ల పూర్తయినాయి,రూఫ్ లెవల్ 57,బిబిఎల్ 19,ఆర్‌సి లెవల్ 2,బిఎల్ 103 ఇంటి నిర్మాణాలు వివిధ దశాలలో ఉన్నాయని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు .ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మాంచుకోవాలి, నరేగా నిధులు ద్వారా ఆ కార్యక్రమం చేపట్టాలని ఆధికారులను ఆదేశం చారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫిషర్ విజయ్ కుమార్,ఎస్‌సిపి ఆర్ గోపాల్‌రెడ్డి, హౌసింగ్ పిడి చంద్ర మౌలి రెడ్డి, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, జడ్పిటిసి జయరాం నాయక్,ఎంపీపీ ప్రమీలా మూర్తి,సర్పంచ్ శివనంద ,హౌసింగ్ ఏఈ జగదీష్,కరెంట్ ఏఈ శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో అర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం



ముస్లిం మతపెద్దతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ.

**మొదటిపేజి తరువాయి...** పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ పేదలను సంపన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటింటికి మంచినీటి పథకం ద్వార ప్రతిఇంటికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అందజేయాలని నిర్ణయిస్తూ చంద్రబాబునాయుడు అన్నివర్గాల భవి ష్యత్తుకు గ్యారెంటీని ఇస్తున్నారన్నారు. అంతకుముందు గ్రామస్థులు టిడిపి శ్రేణులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీకి ఘనస్వాగతం పలుకు తూ సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి శ్రేణులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**జగన్‌రెడ్డి అన్నదాతకు 9 గంటల విధ్యుత్ సరఫరా ఎక్కడ..?**

అన్నదాతకు 9 గంటల విధ్యుత్ సరఫరా ఎక్కడుందని పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రామగిరి పీడర్ నుండి మాకు విధ్యుత్ సరఫరా సక్రమంగా అందటం లేదని ఫలితంగా మేము దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని అక్కడి రైతులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ తమ గోడును వెల్లబోసుకోగా స్పందించిన ఆయన ఎద్దులపల్లి విధ్యుత్ సబ్‌స్టేషన్‌ను సదర్శించి రామగిరి ఫీడర్‌లో విధ్యుత్ సరఫరా చేయటంలో అధికారులు రైతులకు నరకం చూపిస్తున్నారని అనది కారిక విధ్యుత్ కోతలతో రైతు లు సాగు చేసుకున్న పంటలకు నీరందక ఎండు ముఖం పట్టా యని వాపోయారు. రైతులు పంటలు సాగు చేయకపోతే పరిస్థితి దారుణ ంగా తయారవుతుందని తెలియజేస్తూ కోట్లాది ప్రజలకు కడుపు నింపుతున్న రైతు పట్ల నిర్లక్ష్యాన్ని చూపిస్తున్న ప్రభుత్వానికి వారి ఉసురు తగులుతుందని తద్వార జగన్మోహన్‌రెడ్డి అడ్రస్ లేకుంటా పోతారన్నారు. రైతలకు 9 గంటల విధ్యుత్ సరఫరా చేస్తామని హామి ఇచ్చన జగన్మో హన్‌రెడ్డి అధికారాన్ని చేపట్టగానే ఇచ్చిన హామీని బుట్టదాఖాలు చేశా రని కనీసం 4 గంటల విధ్యుత్ సరఫరా ఇవ్వలేని దౌర్భాగ్యపు చేరుకున్నారని పాలన చేతకాకపోతే తప్పుకో వాలని హితవు పలికారు. రైతులకు 9 గంటల విధ్యుత్ సరఫరా అందించని పక్షంలో సబ్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ హెచ్చరించారు.

## చంద్రబాబును నమ్మొద్దు...ఎమ్మెల్యే కాపు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం



గడప గడపలో ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ ఆగస్టు 25 ప్రభాతవార్త

నయవంచకుడు, మోసగాడు తెదేపా అధ్యక్షుడు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడును నమ్మి మరోమారు మోసపోవ ద్దని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి పిలు పునిచ్చారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం మలపనగుడి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజిహెచ్, 15వ ఆర్థిక సంఘం, ఎంపీపీ, మండల జనరల్ నిధలు రూ.83 లక్షలతో నిర్మించిన సచివాలయం, హెల్త్ సెంటర్, ఆర్బీకే కేంద్రాలను ఎమ్మెల్యే కాపు వైకాపా జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రాష్ట్ర మైనార్టీ ఉరుదూ అకాడమీ ఛైర్మెన్ నదీమ్‌అహమ్మద్‌లతో కలసి సర్పంచి రుద్రేష్ అధ్యక్షతన నూతన భవనాల ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నూతన భవనాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికల మ్యానిపెస్టులో 610 హామీలు ఇచ్చిన చంద్రబాబు ఏ ఒక్క హామీ నెరవేర్చ కుండా రైతులు, మహిళా సంఘాల సభ్యులు, అన్ని సామాజిక వర్గాల ప్రజలను అందరని దారుణంగా మోసం చేసిన పెద్దమనిషి తిరిగి తనకు పట్టం కట్టబెట్టాలని మాయ మాటలు చెబుతున్నాడు నమ్మవద్దని సభకు హాజరైన మహిళలు, రైతులకు ఆయన సూచించారు. మనందరి భవిష్యత్తు జగనన్న తోనేనని గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నవరత్నాలతో మహిళా సంఘాల సభ్యులకు, రైతులకు, అవ్వ, తాతలకు, దివ్యాంగులకు, వంటరి మహిళలకు అందరికి సంక్షేమ పథకాలు అందించారని మీ అందరి దీవెనల అందించి మరోమారు జగన్‌హోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. రాయదుర్గం తెదేపా నాయకుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అవినీ తికి మారుపేరని తన పాలనలో నియోజకవర్గం అభివృ ద్ధిని గాలికొదిలి సంపాధనే ధ్యేంగా కమీషన్లతో కోట్లు గడించి నాపై బురద చల్లుతున్నాడని వచ్చే ఎన్నికల్లో కాలవను రాయదుర్గం నుండి సాగనంపాలన్నారు. శ్రీరామరెడ్డి నీటి పథకం ద్వార రూ.41 కోట్లతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు త్వరలోనే తాగునీరు అందించి దాహా ర్తిని తీరుస్తామని మీ సమ స్యలు పరిష్కరిస్తూ మీ అభివృద్ధికి బాటలు వేస్తు న్న నన్ను మరోమారు ఎమ్మెల్యేగా దీవించాలని తెలిపారు. ఇందులో ఎంపీపీ పవిత్ర, జెడ్పీటీసీ హసీనా బాను, మండల కన్వీనర్ హొన్నూరు స్వామి, బోజ రాజునాయక్ తదితరులు ప్రసంగించారు. అనంతరం మలప నగుడి, హెచ్. సిద్దాపురం, హెచ్.ఎస్. తాండ గ్రామాల్లో వైకాపా నాయకులు, కార్య కర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బందితో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు ఈశ్వర్‌రెడ్డి, డిప్యూటి తహశిల్దారు బసవకుమార్, ఎంపీడీఓ భాస్కర్ బాబు, ఈఓఆర్డీ బలరాంరావు, వైద్యాధికారిణి నజనీన్, సచివాలయాల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, గుమ్మగట్ట జెడ్పీటీసీ మహేష్, మండల వైస్ ఎంపీపీ లింగయ్య, సర్పించిలు లక్ష్మి, శ్రీనివాసులురెడ్డి, మల్లి కార్జున, పరమేశ్వరప్ప, జిల్లా మైనార్టీ సభ్యులు రహంతుల్లా, వైకాపా నాయకులు సింగాడి జగదీష్, సింగాడి మంజునాథ్, నాగయ్య, నల్లబండ్ల వంద్రప్ప, గోవర్ధన, గవిసిద్ద, సురేష్, సురేష్‌యాదవ్, తొండ వెంకటేశులు, గన్నిగౌడు, అంజిరెడ్డి, ఎరిస్వామి, సర్మాస్‌వలి, బసవ రాజు, ఖాశీంపీర, శివ, నరసింహులు, ఆనంద తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర పేరుతో జనంలోకి ఎమ్మెల్యే పెద్దారెడ్డి

### - యాడికి మండలంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి సుడిగాలి పర్యటన

### - 28న పాదయాత్ర ముగింపు.. రసవత్తరంగా తాడిపత్రి రాజకీయం









యాడికి మండలం కొట్టాలపల్లిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర రాజకీయాల్లో జెసి సోదరుల అడ్డాగా గుర్తింపు ఉన్న తాడిపత్రి శాసనసభ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నాడు. ఎన్నికల్లో జేసి సోదరులను ఓడించాలని లక్ష్యంతో పాదయాత్ర నిర్వహిస్తూ గ్రామీణ ప్రజలను కలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ప్రస్తుతం తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలంలో ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహిస్తున్నారు. మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా గ్రామాల్లో ప్రజలు కలుసుకుంటూ వారి వినతులు స్వీకరిస్తూ ఒక గ్రామం నుంచి మరో గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించడం విశేషం. శుక్రవారం రోజు యాడికి మండలంలోని వి.కొట్టాలపల్లి, మేములపాడు, నగరూరు గ్రామాల్లో ఎమ్మెల్యే పెదారెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. రోజు రెండు మూడు గ్రామాలు చొప్పున పర్యటిస్తూ ప్రజలను కలుసుకుంటున్నారు. వచ్చే సోమవారం యాడికి మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించి ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాదయాత్రను ముగించనున్నారు. యాడికి సభను విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే తాడిపత్రి నియోజకవర్గంలో పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, తాడిపత్రిరూరల్ మండలాల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాదయాత్రల పేరుతో విడుదల వారీగా సుడిగాలి పర్యటన నిర్వహించారు. యాడికి మండలంలో కూడా పాదయాత్ర పూర్తయితే నియోజకవర్గంలో పర్యటన నిర్వహించారు. యాడికి మండలంలో కూడా పాదయాత్ర పూర్తయితే నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి అయినట్లు అవుతుంది. వచ్చే ఎన్నికల్లో వైసీపీ తరపున కేతిరెడ్డి పెద్దారెడ్డి బరిలో దిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. టిడిపి తరపున తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి, పోటీ చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. వచ్చే ఎ న్నికల్లో తన కుమారుని గెలిపి ంచుకోవాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సర్వశక్తుల ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాడిపత్రి రాజకీయం రాష్ట్రంలోనే టాపిక్‌గా మారే అవకాశం ఉంది.

## అర్బన్ లింకురోడ్డు పనులు పూర్తి చేయాలి

### - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



లింకురోడ్డు తొలగింపు పనులను పరిశీలిస్తున్న జెసి కేతన్‌గార్గ్, ఆర్డీఒ

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని అర్బన్ లింకురోడ్డు భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో అర్బన్ లింకు రోడ్డు భూసేకరణ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్బన్ లింకురోడ్డు భూసేకరణలో భాగంగా భవనాలు, కొలతల పనులు సక్రమంగా చేపట్టాల న్నారు. భవనాల యజమానులకు పరిహారం సక్రమంగా అందేలా చూడాల ని ఆదేశించారు. ఈ సందర్భంగా భవనాల యజమానులతో మాట్లాడి అర్బన్ లింకు రోడ్డులో భాగంగా తొలగింపు స్థానంలో ఏవేవి వున్నాయో, ఎక్కడ వరకు భవనాల తొలగింపు జరగనుంది అనేది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ మధుసూదన్, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ రమణారెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, నేషనల్ హైవే ఈఈ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డిజిఎస్ కళాశాలలో ల్యాబ్ ప్రారంభించిన మంత్రి

### - ఘనస్వాగతం పలికిన ఎన్‌సిసి క్యాడెట్లు




విద్యార్థులతో మంత్రి పెద్దిరెడ్డి, తదితరులు

హిందూపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త

రాయలసీమలో ప్రసిద్ధి చెందిన ఎస్‌డిజిఎస్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్యూనికేషన్ ల్యాబ్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. మంత్రి వెంట పార్టీ ఇన్‌చార్జ్ దీపిక, గుడ్డంపల్లి వేణురెడ్డి వున్నారు. కళాశాల కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో మంత్రికి ఎన్‌సిసి క్యాడెట్లు మార్చ్ ఫాస్ట్ తో అభివాదం చేసి ఘనస్వాగతం పలికారు. ఆవరణలో వున్న వాసవిమాత విగ్ర హానికి మంత్రి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మంత్రి తో సమావేశమయ్యారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి వసతులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఇక్కడి వ్యాపారులకు, ఇతర వర్గాలకు ఎవరి వల్ల గాని ఇబ్బందులు కలగకుండా వైసిపి పాలనలో శాంతిభద్రతలు కాపాడుతామ న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు చంద్రమోహన్, ఉపాధ్యక్షులు దాసా సురేష్, కోశాధికారి నందకిషోర్, ప్రిన్సిపాళ్లు ప్రసాద్, నాగేంద్రకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, మండిమర్చంట్ అసోసి యేష న్, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


## రాజకీయాల్లో విభేదాలు ఉండాలే కానీ విద్వేషాలు ఉండకూడదు



మాట్లాడుతున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**మొదటిపేజి తరువాయి...** ఇదే నాకు తృప్తినిచ్చి ంది. 89లో 98లో ఎంపిగాకూడా పోటీ చేయమని ఆహ్వానించి ంది. ప్రస్తుతం రాజకీయాల్లో సారాయి వేలం లాగా టికెట్లను సైతం వేలం వేస్తూ ఉండడం దౌర్భాగ్యమైన పరిస్థితి అన్నారు. వీటిని కూడా ప్రజల వద్దకు తీసుకెళ్లి చర్చించాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. ఎప్పుడు రాజకీయంలో డబ్బేప్రధానంగా పనిచే యదు జనంలో మమేకమైనప్పుడే ఏ వ్యక్తి అయినా నెగ్గుకురాగలుగు తాడని చెప్పారు, అని ఆయన కర్ణాటక రాష్ట్రంలో గౌరిబిదనూరు ఎమ్మెల్యే అభివృద్ధి చేసినప్పటికీ ఇండిపెండెంట్ అభ్యర్థి పంచిన డబ్బు నేపథ్యంలో ఓటమి చెందాడని విన్నానని తెలిపారు. అయితే అదే నియోజకవర్గంలో సమీపంలో ఉన్న చిక్కబళ్లాపూర్ నియో జకవర్గంలో డబ్బు పంచిన వ్యక్తి ఓటమి చెందాడు ట్యూషన్ చెప్పే వ్యక్తి 36వేల ఓట్లతో విజయం సాధించారు. మరి ఈ తేడాను గమనిస్తే డబ్బు కన్నా జపనంలో మమేకం కావడమే గెలుపోట ములను నిర్ణయిస్తుం దన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఆర్భాటాలకు వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని ఆయన పిలపుని చ్చారు. ప్రజల వద్ద కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలు స్వీకరించి తనకు అందిస్తే సిడబ్ల్యూసి కమిటీలు ముం దుంచి నిర్ణయాలు తీసుకునే విధంగా కృషి చేస్తామన్నారు. తన రాజకీయ రీ ఎంట్రీకి ముందు రెండు నెలలుగా జరుగు తున్న సంఘటనను నన్ను ఎంతగానో బాధించాయి. ఎంతో మంది నా దగ్గరకు వచ్చి పరిస్థితిని తెలియే సినప్పుడు ఆవేదన చెందాల్సి న పరిస్థితి ఏర్పడిం దన్నారు. నా వల్ల నష్టపోతు న్నారేమో అన్న ఆవేదన నన్ను ఎంతగానో బాధించింది. ఈ నేపథ్యంలోనే రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వాల నుకున్న పుడు ఆశించకు ండానే, ఊహజ ంచకుండానే, ప్రయ త్నించకుం డానే, కాంగ్రెస్ అధిష్టానం నన్ను 39 మంది సభ్యులు ఉన్న సిడబ్ల్యూసి కమిటీలు నన్ను సభ్యుడిగా తీసుకోవడం మీరందరూ ఇచ్చిన టువంటి స్ఫూర్తి మీరు చూపించిన ప్రేమాభి మానాలతో నన్ను ఆ స్థితికి చేర్చాయని ముకళిత హస్తాలతో భావేద్వేగంతో విన్నవించుకు న్నారు. సత్యసాయి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సుధా కర్, ఏఐసిసి సభ్యుడు కోటా సత్యం, కెటి శ్రీధర్, స్థానిక నేతలు డాక్టర్‌రవి, మాజీ సర్పం చు మంజునాథ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్‌లు ప్రభాకర్‌రెడ్డి, నరసిం హమూర్తి, గుడిబండ మండల కన్వీనర్ నాగరాజు, కాంట్రాక్టు ఈశ్వరప్ప, ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో రఘువీరారెడ్డికి ఘనస్వాగతం




. ర్యాలీలో పాల్గొన్న రఘువీరారెడ్డి

లేపాక్షి, ఆగస్టు 25 ప్రభాతవార్త

సిడబ్ల్యుసి మెంబర్‌గా ఎన్నికై తొలిసారి కొడికొండ చెక్‌పోస్టు మీదుగా మడకశిరకు వెళుతున్న రఘువీరారెడ్డికి లేపాక్షి నంది విగ్రహం వద్ద బాలాజీ మనోహర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలతో ఘన స్వాగం పలికారు. ఈ సందర్భంగా నంది విగ్రహం నుండి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేవాలయంలో దుర్గావీరభద్రస్వా మికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామాంజినేయులు, నాగరాజు, అమానుల, జమీల్, మహబూబ్‌బాష, సమీ యులా, ఫయాజ్, ఆసీఫ్, తిరుపాల్, అజంతుల్లా, సద్రుల్లా, గంగాధరప్ప, రవి, సయ్యద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4వ రోజు కొనసాగిన ప్రజాసంక్షేమయాత్ర



రజకుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజాసంక్షేమయాత్ర 4వ రోజు శుక్రవారం మండలంలో కొనసాగింది. ఇందులో భాగంగా కొట్టాలపల్లి నుండి ప్రారంభమై వేముల పాడు మీదుగా నగరూరు వరకు కొనసాగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఆదరించి గెలిపించిన ప్రజల సంక్షేమమే ఈ ప్రజాసంక్షేమయాత్ర ముఖ్యఉద్దేశ్యమన్నారు. గతం లో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజ లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. నగరూరుకు చేరుకున్న ఎమ్మెల్యేకు ఎంపిపి బొంబాయి ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గ్రామ ప్రజలు బాణసంచా పేల్చి పూల మాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం , ఆరోగ్య కేంద్రం, సచివాలయాలను ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి, యాడికి, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండలాలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.